# స్నేతనయన

ఆనుకోకుండా వచ్చిపడిన ఆదివారం మీద అంతకంతకు విసుగెక్కువవుతున్నది రామారావుకి ఉద్యోగంలో చేరిన కొత్తలో ఆదివారం ఎప్పుడొస్తుందాఅని ఆతురపడేవాడు బుధవారం కూడా ఆదివారమయితే ఎంత బావుండుననుకునేవాడు ఈనాడుఆదివారం కూడా బుధవారమయితే వెంకటేశ్వరస్వామికి జుట్టు సమర్పిద్దామనుకుంటున్నాడు జుట్టు మీద రామారావుకున్న ప్రేమ ఇంతా అంతా కాదు. అనుదినం దాని అలంకరణకోసం అరగంటయినావ్యయంకాకుండాఉంటేఆరోజు వృధాపోయినట్టుండేది శోభనం పెళ్ళికూతురికి మల్లె మొగ్గలజడ కుట్టినంత సినా అంత సేవు పట్టదు ఈ గుప్పెడు వెంట్రుకలూ దువ్వడానికి ఈయనకు ఇంత కావలసి వస్తోంది. ఇంట్లోనూ, బైటా కూడా ఈ విధమ్మైనవరిహాసాలు వినవస్తున్నా పట్టించుకోకుండా లేకలేక కలిగిన రామచంద్రమూర్తిని చూసుకునే దశరధమహారాజులా జుట్టుమీద మమకారం పెంచుకుంటున్న రామారావు ఆదివారాన్ని మరోవారం వెయ్యగలిగిన దేవుడంటూ ఉంటేవాడికి జుత్తు ఇచ్చేయడానికి సిద్ధపడుతున్నాడు

ఇంతకూ తన జుట్టుమీద తన కంత యిది ఎందుకు కలిగింది అని కూర్చుని తాపీగా ఆలోచించడం మొదలుపెట్టాడు ఈ ఆదివారం

అసలీ ఆదివారంనాడే అతని కింత వైరాగ్యం పుట్టింది జుట్టుమీద ఒకానొక నిశీధంలో సంసారంమీద, సామ్రాజ్యంమీద విరక్తిపుట్టి, శ్రీమతినీ, ఆమె పొత్తిళ్ళలో పడుకున్న పసి శిశువునూ విడిచిపోయి అశ్వత్థవృక్షంకింద ఆసీనుడైన బుద్ధ భగవానునివలె తన పందిరిమంచం మధ్య బైఠాయించాడు, రామారావు.

*　　*　　*

గడచిన ఆదివారం ... ఉదయం లేస్తూనే భార్య అభ్యంగనస్నానం చేయించి, ఆమె కూడా చేసి పిచ్చాపాటీ మాట్లాడుతూ, పెళ్ళినాటి కబుర్లతో గిలిగింతలు పెడుతూ, ఆమె పరవశిస్తూ తనను పరవశింపజేస్తూ, పదకొండయ్యేసరికి, పెళ్ళినాటివలెనే ఒక్క కంచంపెట్టి దాని కెదురుగా ఓ పీటవేసి, ఆ పీటకు ఎడమవైపు ఓ పీటవేసి వచ్చి కూర్చోమంది.

గోడవారపీట అలానే విడిచేసి ఇవతలపీటమీద తనుకూర్చున్నాడు. మంచినీళ్ళు పెడుతున్న ఆమెతలయెత్తి చూసి—

"బాగావేఉంది మీ పరవ....తండ్రి కాబోతున్నారుకనక పుట్టబోయే అమ్మాయికి మీ కుడిప్రక్క ఖాళీ వదలడం మంచిదే కాని . .. నే నింక అమ్మాయిని కానుగా . .అని నవ్వింది.



# కుమారి కళ్యాణి

> ఆమె నవ్వుతుంటే, అతడు కన్నులరమోడ్చి మహా తపస్విలా చూశాడు. అది మేనకను చూసే విశ్వామిత్రుడి చూపు కాదు. మరేమిటో!!

ఆమె నవ్వుతుంది.

అందరూ నవ్వుతారు.

నవ్వడమనేదిఅందరికీచేతనైన కళ కాదు.కొందరి నవ్వుశబ్దాన్ని పట్టికానిగ్రహించలేము. కొందరి నవ్వువల్లకలిగేశబ్దం అదినవ్వులా అనిపించనివ్వదు. అంతేకాదు—వారి ముఖం చూసినానవ్వుతున్నారనిపించదు. వాతావరణాన్ని బట్టి, పరిసరాలలోని ఇతరుల ముఖలక్షణాలనుబట్టీవారునవ్వుతున్నారని అనుకోవాలి.

కాని—

ఆమె నవ్వు అలాంటిదికాదు.

శబ్దం లేకుండా నవ్వుతుంది.

పెదవి మెదలకుండా నవ్వుతుంది.

నవ్వుతూన్నప్పుడు ఆమె కళ్ళు చూడాలి.

ఆ కళ్ళు నవ్వుతున్నాయనిపిస్తుంది.

పెళ్ళిచూపులకు వెళ్ళిననాడు ఆ నవ్వుతూన్న కళ్ళతో తన ఆలోచనలకు కళ్ళెం వేసింది.

తన భ్రమకాని ఆమెఎప్పుడూ నవ్వుతూనే ఉంటుంది. తనకు ఇష్టంలేనివని జరుగుతూంటే మాత్రం శబ్దంవెలువడే నవ్వు నవ్వుతుంది. అదికొంచెం కలవరపరుస్తుంది తనను. ఆ నవ్వును ఇతరులు అర్థం చేసుకోలేరు. శబ్దంపుట్టేటప్పుడు నవ్వే నవ్వులో కళ్ళుమౌనం వహిస్తాయామెకు.

ఈనాడామె కళ్ళతో నవ్వుతోంది.

ఆ కళ్ళలో ఎంత గర్వం....

అది కూడా తనవంటి మూర్తిని మరో కళ్యాణివితః ప్రపంచానికి త్వరలో అందివ్వబోతున్నాననే గర్వం....

ఆమె నవ్వుతూంటే తను కదలకుండా కన్నులరమోడ్చి మహా తపస్విలా చూశాడు. అది మేనకను చూసే విశ్వామిత్రుడి చూపుకాదు. శివధనస్సు విరిచిన వేళ అంతిపురి మేడమీదనుండి వినిపించిన కిలకిలారవాల మధ్య కనిపించిన కలకలలాడే కన్నెసీతవైపు రాముడు చూసిన చూపు—అనుకున్నాడతను.

"చాల్లెండి....అలా చూస్తూ ఎప్పుడో నన్నుపరమాన్నంలా జుర్రేసేటట్టున్నారు..... అని నవ్వి రెక్కపుచ్చుకులేవదీసి పక్కపీటమీదకు నడిపింది. చూపు కదల్చకుండా తను పీట మారాడు. తను మారలేదు. ఆమె మార్చింది. అలా చూస్తూనే ఉన్నాడు.

"ఏమిటండీ... నాకసలే ఆయాసంగా ఉంది. ఏదో మునిగిపోయినట్టు లోపల ఊరికే కదిలిపోతోంది ఈ పిల్ల" అని రెండు కాళ్ళూ జాపుకు కూర్చుంది. అప్రయత్నంగా ఆమె చెమ్మ అతనికి చేరబడింది.

"ఏం....డాక్టర్ని పిలవనా"' అని గుబగుబలాడి పోయాడు.

ఆమె నవ్వుతూ తన వక్షంమీద నున్న తల పైకెత్తి, వోరగా చూసి నవ్వి, ముక్కున వేలు వేసుకుంది.

చెమ్మగిల్లబోయే తన కన్నులు కలువలయ్యాయి. రెండు మూడు క్షణాలలో ఆమె తాపీగా సర్దుకుని "ఇంత అమాయకులు కదా మీరు. ఆఫీసులో అందరిమీద ఎలా అధికారం చేస్తున్నారండి.....రేపు నేను వెడితే ఎలా ఉంటారు." అని వర్ణన ప్రారంభించింది.

"హాఁ....మన సంగతి నీకేం తెలుసు" అని పీటను అటూ, ఇటూ ఊగి, ఆమె బుగ్గ పట్టుకుని "అయితే



నువ్వు లేనిదా ప్రయాణం ?"

"రేపుకాకపోతే ఎల్లుండి....అన్నయ్యకో నాన్నకో తీరుబడి కాగానే వచ్చి తీసికెడతారుకదా....లేకపోతే మీరు పోస్తారా యేమిటి పురుడు" అని అరమోడ్పు కన్నులతో నవ్వింది.

"నిన్ను పంపదలుచుకోలేదు. నేనేపోస్తాను పురుడు. ఒక్క క్షణం నేను నిన్ను విడిచి ఉండలేను....ఊఁ......ఏమైనా సరే"

"సరేలెండి.....అది తరువాయి విషయం....ముందు భోజనం చేయండి. నా కంత హితవుగా లేదు కానీ కాకరకాయపులుసు పచ్చడి ముద్దలు రెండు పెట్టండి. కాస్త వారూ అన్నం దిగుతుం

# స్మితనయన

దేమో చూస్తాను" అని అన్నం కలిపింది.

"ఇదిగో అమ్మాయ్...ఇదే చెప్పడం నీకు....మీ అన్నయ్య వచ్చినా, మీ నాన్న వచ్చినా ఆ ప్రస్తావన నాముందు రానివ్వకు. నువ్వే చెప్పు....ఏమయినా సరే మా ఆయన నన్ను విడిచి ఉండరనీ, పుట్టింటికి పంపరనీ గట్టిగా చెప్పెయ్యి."

"అలాగేలెండి. మీ చేతుల్లో పెట్టాక మీ ఇష్టం వచ్చినట్టుండాలే కానీ....."

"అదిగో నీకు కోపం వస్తూన్నట్టుంది."

అని చిబుకం పైకెత్తేసరికి ఆమె నవ్వుతూ—

"కోపమూలేదు.....ఏమీ లేదు....పువ్వుల్లో పెట్టి పువ్వుల్లా చూసుకునే మొగుడిమీద కోపతాపాలు ప్రదర్శించే తెలివి నా కివ్వలేదు పరమేశ్వరుడు."

అన్నప్పు డావిడ మనసుతో ప్రక్కవాటాలోని తాలూకా ఆఫీసు గుమాస్తా సంసారం మసలుతోందని గ్రహించాడు.

"కానీ.....ఒక్క విషయం...సాధారణంగా కన్నవారికి తమ కూతురు పురుడు తమ యింట్లోనే పొయ్యాలని ఉంటుంది. అందులో మొదటిసారి....అందుకని ఈ ఒక్కసారికీ..." అని నవ్వుతూ రెండు కాకరకాయ ముక్కలు గింజలతో సహా నోట్లో పెట్టింది.

అమె మాటలు చేదుకంటె ఆ ముక్కలే నయమనిపించినట్లున్నాయి. కిమన్నాస్తిగా మింగేశాడు.

"అయితే తప్పదంటావ్?"

"తప్పదనికాదు...తప్పితే 'తప్పు' అనిపించుకుంటుంది."

మరో పచ్చడి ముద్ద అందిచ్చింది.

తెలియకుండా అదీ మింగేశాడు.

"ఏమో మరి....నువ్వు వారం రోజుల్లో తిరిగి వచ్చేయాలి" అని అనక్తిగా చూశాడు.

ఈసారి శబ్దం కాకుండా నవ్వలేకపోయింది. రెండు మూడు క్షణాలు నవ్వి—

"వారం రోజు లెందుకూ.....సాయంత్రానికి నాన్న వస్తాడా, నిన్నటి ఉత్తరం ప్రకారం.....రేపు ఉదయం ప్రయాణం.....మళ్ళీ శనివారం సాయంత్రానికి వచ్చేస్తాను. ఏం." అని నవ్వింది.

"నువ్వు నవ్వుతున్నావు" అన్నాడు చంటి పిల్లలా బుంగమూతి పెట్టి.

"నవ్వకుండా ఏం చెయ్యను. తొమ్మిదో నెలలో పురిటికి పుట్టింటికివెళ్లే భార్యను వారం రోజుల్లో తిరిగి రమ్మనే ఆఫీసర్ గారిని చూస్తే నవ్వురాదూ" అని కోరగాచూసింది.

"పోనీ ఎన్నాళ్ళుంటావో చెప్పు"

బ్రతిమాలే ధోరణిలో పడ్డాడు.

"అసలు నేను వెళ్ళను."

అని చెయ్యి కంచంలో విదలించి పక్కకు తిరిగేసింది.

"హమ్మయ్యో .... అదంతా కోపమే ..అదికాదే ఎన్నాళ్ళుంటావో చెపితే...."

"చెపితే" అని వెక్కిరించే మూతిపెట్టాక ఆమె కోపాన్ని అభినయిస్తూన్నదని గ్రహించాడు.

"అసలు నాకు తెలీదు కాదుటే" అమాయకంగా అడిగాడు.

"నాకూ తెలీదు"

"చెప్పవా" అని చిబుకం పుచ్చుకులాలవగా....

"ఏం చెప్పనూ....వెళ్ళాలా....వెళ్ళాక పురుడు రావాలా? అదయాక పిల్లకు మూడోనెల రావాలా....కాదూ కూడదంటే అయిదోనెలవరకూ అయినా ఉండాలా?" అని ఫకాల్న నవ్వేసింది.

* * *

అయిదు నెలలు....ఇరవై ఆదివారాలపైమాట.. హమ్మయ్యో అని మంచంమీద ఒరిగి నిద్రకు యత్నిస్తున్నాడు రామారావు. ★


జవిమ్మావారి లివర్‌క్యూర్

పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు



నెలవారీ మకాములు

పసిపాపల లివర్ & స్ప్లీన్ వ్యాధుల విషయంలో మా ఖాతాదార్ల సుఖ, సౌఖ్యముల నిమిత్తము, మా డాక్టరుగారు యీ క్రింది ప్రదేశములలో ప్రతి నెల నిర్ణీతమైన తేదీలలోను, గంటలలోను, తగిన సలహా లిచ్చుటకై హాజరులో నుండగలరు.

| స్థలము | తేదీ | వేళలు | అడ్రసు |
|---|---|---|---|
| నెల్లూరు | 6 | ఉ॥ 9 నుండి 12 | అజంత హోటల్, ట్రంక్ రోడ్, |
| సికిందరాబాద్ | 8 | ఉ॥ 9 నుండి 12<br>సా॥ 3 నుండి 5 | రాజ్ మహల్ హోటల్, సరోజినీదేవి రోడ్. |
| హైదరాబాద్ | 9, 26 | ఉ॥ 9 నుండి 12<br>సా॥ 3 నుండి 5 | న్యూ తాజ్ మహల్ హోటల్. (లాడ్జింగ్ సెక్షన్) ఓల్డ్ ఇండియా కాఫీహౌస్, సుల్తాన్ బజారురోడ్. |
| తెనాలి | 12 | ఉ॥ 9 నుండి 11 | కన్యకాపరమేశ్వరీ సత్రం. |
| చీరాల | 13 | సా॥ 3 నుండి 6 | రాజ్ మహల్ లాడ్జి, రైల్వేస్టేషన్ దగ్గర |
| గుంటూరు | 14 | ఉ॥ 9 నుండి 12 | మె॥ మెడికల్ స్టోర్సుకొత్తపేట. |
| గుడివాడ | 15 | ఉ॥ 9 నుండి 11 | మె॥ ప్రభాత్ మెడికల్ స్టోర్సు. |
| మచిలీపట్నం | 16 | ఉ॥ 9 నుండి 12 | మె॥ఆనందఫార్మసీ, మెయిన్‌రోడ్ |
| భీమవరం | 18 | మ॥ 1 నుండి 3 | మె॥ ప్రసాద్ సన్సు & కంపెనీ, కెమిస్టులు. |
| రాజమండ్రి | 19 | ఉ॥ 9 నుండి 12 | మె॥ఈశ్వరదాస్ &కంపెనీ, ఏజెంట్, జాండుకంపెనీ, 3/101, ఇన్నీసుపేట |
| కాకినాడ | 20 | ఉ॥ 9 నుండి 11 | మె॥ వి. ఎల్. మూర్తి & సన్ మార్కెట్ రోడ్. |
| మదనపల్లి | 28 | ఉ॥ 9 నుండి 11 | మె॥ హయగ్రీవ షాప్. |
| చిత్తూరు | 30 | ఉ॥ 9 నుండి 11 | ఓరియంటల్ లాడ్జి, హైరోడ్. |
| తిరుపతి | 30 | సా॥ 3 నుండి 5 | డాక్టర్ ఆర్. గోపీనాథ్, 333, కర్నాలవీధి. |
| [illegible] | 15 | ఉ॥ 9 నుండి 11<br>సా॥ 4 నుండి 6 | మెసర్సు సిటీ కెమిస్టుస్ షాపు, |

జవిమ్మ వెంకటరమణయ్య & సన్సు,
మద్రాసు - 4.

బ్రాంచీలు : హిందీ వీధి, గాంధీనగర్, విజయవాడ-2. | ఓరుగంటివారి వీధి, విజయనగరం సిటీ.